విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 29 ఆగస్టు 2025 | 8 పేజీలు

అక్టోబర్ 2 లోపు టిట్కో ఇల్లు లబ్ధిదారులకు అందించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పరిధిలో ఉన్నటువంటి టిట్కో ఇళ్ల లబ్ధిదారులకు అక్టోబర్ 2 లోపు లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం లక్ష్మి నగర్‌లోని టిడ్కో భవనాలను టిడ్కో, ఇంజనీరింగ్, హార్టికల్చర్, మెప్మా శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ భవనాల పరిసరాలను, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. టిడ్కో గృహాలలోకి వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, ఈఈలు విజయ్ కుమార్ రెడ్డి, ధనలక్ష్మి, డిఈలు. బాల మల్లేష్, ఏఈలు. అంజలి కుమార్, భవన్, టిడ్కో సిబ్బంది నగరపాలక సంస్థ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: చాపాడు మండలంలోని అల్లాడుపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన తన్వి ఫిలింగ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు. కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మెన్ ద్వార్శల గురివిరెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, వేమారెడ్డి, బద్రిపల్లె స్వామి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పిఎం కుసుం కార్యక్రమ అమలుకు చర్యలను వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రధానమంత్రి కుసుం కార్యక్రమ అమలుకు చర్యలను వేగవంతం చేయాలని జిల్లాలో చిన్న తరహా నీటి పారుదల ట్యాంకులను నింపడంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రధానమంత్రి కుసుం, చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణ, భూగర్భ జలాల పెంపుదల, వికలాంగ పింఛన్లు, బాలల సంరక్షణ సంస్థల ఏర్పాట్లు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. విజయానంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి కుసుం కార్యక్రమంలో సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయబోయే కంపెనీలకు గుర్తించబడిన ప్రభుత్వ, ప్రైవేటు భూములను త్వరగా అందజేయాలని దీనిపై పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలలో చిన్న తరహా నీటిపారుదల ట్యాంకుల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని, బాలల సంరక్షణ సంస్థల ఏర్పాటు దానికి సంబంధించిన కమిటీల ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

బెల్టు తీసేదెవరు!

- మద్యం దుకాణాలపై.. కొరవడిన పర్యవేక్షణ.!
- వాడవాడలా వెలిసిన బెల్ట్ షాపులు..
- పల్లెలు, కాలనీల్లో అందుబాటులో మద్యం
- బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వ్యాపారులు
- కనిపించని అబ్కారీ శాఖ అధికారుల దాడులు
- మామూళ్ల మత్తులో జోగుతున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-రాజంపేట: రోగులకు అత్యవసర మందులు ఏ సమయంలోనైనా..

అందుతున్నాయోలేవో కాని మద్యం మాత్రం రాజంపేటలో కోడి కూయక ముందే లభిస్తోందని చెప్పడంలో సందేహం లేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం దుకాణాలు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన తర్వాత మందుబాబులు కావాల్సిన బ్రాండ్లు కొనుక్కోవచ్చు తాగొచ్చు. అయితే ఎక్కడో ఉన్న మద్యం దుకాణాలకు వెళ్లి కొనుక్కునేందుకు ఇబ్బంది పడకుండా అందుబాటులో కూడా మద్యం దొరికే సౌలభ్యం అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రతీ పల్లెలోనూ, పట్టణాల పరిధిలోని కాలనీల్లోనూ ఉన్నాయని మందుబాబులు చెబుతున్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సమీపంలో బడ్డీ కొట్టుకు వెళ్తే కావలసిన మందు దొరకడంతో మందుబాబులు ఖుషీ ఖుషీగా ఉంటున్నారు. ఆదాయం అధికంగా ఉంటుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణకు పలువురు పోటీపడుతున్నారు. ఇదే అవకాశంగా గ్రామాల్లోని అధికార పార్టీ నాయకులు బెల్ట్ షాపుల నిర్వహణకు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. బెల్ట్ షాపుల నియంత్రణపై చర్యలు తీసుకోవలసిన అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా బెల్ట్ షాపుల నియంత్రణపై అధికారులు దృష్టి పెట్టడం లేదని ప్రజల నుండి బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రతి గ్రామం, కాలనీల్లో ఎనీ టైం మద్యం అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులు బ్రాండ్లను బట్టి రూ.30 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. పల్లెల్లో నుండి పట్టణాలకు మద్యం కోసం వెళ్లకుండానే అందుబాటులో మద్యం దొరుకుతుండటంతో మందుబాబులు అదనపు మొత్తాన్ని భారంగా భావించడం లేదు. ఏ సమయంలోనైనా కావాల్సిన మందు దొరుకుతుండటంతో మందుబాబులు బెల్ట్ దుకాణాలను ఎక్కువగా ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది.



బెల్ట్ షాపులకు నేతల అండ..

కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చి సుమారు ఏడాది పూర్తి అయింది. ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి ప్రైవేట్ వైన్స్ షాపులకు అనుమతించింది. ఇదే సమయంలో అన్ని ప్రాంతాల్లో, గ్రామాలలో వాడవాడల మద్యం బెల్టు షాపులు కూడా వెలిశాయి.

2లో

మున్సిపాలిటీ బలోపేతానికే ఈ చేరికలు

- టిడిపి నుంచి తలుపులు తెరిచే ఉంచాం
- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ బలోపేతం కోసమే వైసీపీ నుంచి చేరికలను ఆహ్వానిస్తున్నామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. మా నెక్స్ టార్గెట్ పులివెందుల మున్సిపాలిటీనే అని గురి పెట్టామన్నారు. టిడిపి నుంచి తలుపులు తెరిచే ఉన్నాయని వైఎస్ఆర్సిపి శ్రేణులు నిర్భయంగా పార్టీలో చేరచ్చని వారికి అండదండలు ఇస్తామన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల మునిసిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని పులివెందులలో వర్షం పడితే శ్రీరామ హాల్ రోడ్డు సముద్రంలాగా ఉంటుందని, నేను బాగు చేసేకి మున్సిపాలిటీని వెళుతున్న వారికి టైం లేదన్నారు. మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే పార్టీలో చేరుతున్నారని కూటమి ప్రభుత్వంలో మేము కూడా భాగస్వామ్యం కావాలని మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతాం

..మిగతా 2లో

అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులకు వార్డులలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ 36పనులకు గాను రూ.3.50లక్షల నిధులతో పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా పెద్దపీట వేస్తున్నామని రాబోయే రోజులలో రాయచోటి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి, మున్సిపాలిటీలో ఉండే టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మంత్రి చొరవతో 62మంది బాధితులకు రూ.60.24లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. ఈ చెక్కులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

నేడే మండల మీట్

విశాలాంధ్ర-రామాపురం: నేడు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సభాభవనం లో ఎంపీపీ అధ్యక్షతన మండలమీట్ నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీఓ జాషువా తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో అన్ని శాఖ లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీ క్ష జరుగు తుందని పేర్కొన్నారు. ఆయా శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికతో సమావేశానికి తప్ప హాజరు కా వాలని కోరారు. ఈ సమావేశానికి జెడ్పిటిసి సభ్యుడు ఎంపిటీసీ సభ్యులు సర్పంచులు మండల కో ఆప్షన్ మెంబర్ సచివాలయం కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు తని ఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ సీఐ శివన్న హెడ్ కానిస్టేబుల్ మహ మ్మద్ రఫీ, వ్యవసాయ శాఖ సహాయ సం చాలకులు మురళి ధర్ రెడ్డితో కలిసి నంది పల్లె బ్రహ్మంగారిమఠం మల్లేపల్లి పలు షా పుల్లో సోదాలు చేపట్టారు. ఫర్టిలైజర్ యా జమాన్యాలు రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులను ప్రభుత్వం కేటాయించిన ధరలకే అమ్మకాలు చేయాల ని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఎరువుల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ బలోపేతానికే ఈ చేరికలు

మొదటి పేజీ తరువాయి

అనే ఉద్దేశ్యంతోనే సీఎం చంద్రబాబు నాయకత్వంలో మేము కూడా పని చేయాలని ఆలోచనలతో వస్తున్నారన్నారు. వైసీపీలో విలువ లేదని విలువ లేని చోట ఉండటం ఎందుకు అని భావనతోనే టీడీపీలో చేరుతున్నామని పార్టీలో చేరిన వారు అన్నారు. పార్టీలో చేరిన డాక్టర్ ఫిజియోథెరపీ సాయి కిషోర్ కుటుంబ సభ్యులు, వెంకటేశ్వర రెడ్డి(వెంకీ) వారి కుటుంబ సభ్యులు అనుచరులు, మిత్రులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు.ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగదు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన చెస్ మరియు 100 మీటర్లు రన్నింగ్ రేస్‌లో వి జయం సాధించిన విజేతలకు పాములపాటి సుబ్బరాయుడు నాయుడు అన్న కీర్తిశేషులు పాములపాటి వెంకటసుబ్బానాయుడు జ్ఞాప కార్థంగా ఆయన చిత్ర పటాన్ని ఉంచి త మ్ముడు పాములపాటి సుబ్బరాయుడు నా యుడు చేతుల మీదుగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి సమక్షంలో చెస్ విజేత కు 1116 రూపాయలు, రన్నింగ్ రేస్ విజేత కు రూ.1000 చొప్పున అందజేసి విజే తలను క్రీడా రంగాన్ని ప్రోత్సాహించారు.

బెల్టు తీసేదెవరు!

మొదటి పేజీ తరువాయి

గతంలో ప్రభుత్వ వైన్స్ కావడం.. డిమాండ్ ఉన్న బ్రాండ్లు అందుబాటులో లేక పోవడంతో బెల్ట్ షాపులపై పెద్దగా ఎవరూ దృష్టి సారించలేదు. ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తులు మద్యం దుకాణాలను నిర్వహిస్తుం డటం.. వారి ద్వారా కావాల్సినంత మద్యం, కోరిన బ్రాండ్లు దొరుకుతుండటంతో బెల్ట్ షాపుల యథేచ్ఛగా వెలిశాయి. మద్యం షాపుల లైసెన్స్ దారులతో సిండికేట్ అయిన కొందరు నేతలు గ్రామాల్లో తమ అనుచరుల ద్వారా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా బెల్ట్ షాపుల నిర్వాహకులకు అధికార పార్టీనేతల అండ ఉండటం, కొన్ని ప్రాంతాల్లో వారి అనుచరులే దుకాణాల నిర్వహిస్తుండటంతో వీటిని అడ్డుకునే వారే లేకుండా పోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో బెల్ట్ షాపుల బెడదను తట్టుకోలేక స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోలేదని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి గ్రామంలోనూ రెండు నుంచి మూడు వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. బెల్టు ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తుందని గ్రహించిన మద్యం వ్యాపారులు కూడా వాటిని ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.

ఫోన్ కొట్టు.. మందు పట్టు..

బెల్ట్ దుకాణాలతో పలు కాలనీల్లో, పల్లెల్లో మద్యం మందుబాబులకు చేరువైంది. కొన్ని గ్రామాల్లో ఫోన్ కొట్టు.. మందు పట్టు అనే సౌకర్యాన్ని కూడా వ్యాపారులు అమలు చేస్తున్నారని సమాచారం. బెల్ట్ షాపుల్లో అన్ని వేళల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. మందు బాబులు తెల్లవారుజాము నుంచే ఆయా షాపుల వద్ద బహిరంగంగానే మద్యం తాగుతున్నా అధికారులు, పోలీసులు కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రతిరోజు బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు.

ఎక్కడబడితే అక్కడ బెల్టు దుకాణాలు..

నియోజకవర్గ కేంద్రంలోని ఆరు మండలాలలో ఇబ్బడి ముబ్బడిగా బెల్ట్ దుకాణాలు ఉన్నట్లు బహిరంగంగానే ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాజంపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో జోరుగా బెల్ట్ దందా కొనసాగుతుందని పుకార్లు షికార్లుగా వినిపిస్తున్నాయి. పట్టణంలో ఉన్నటువంటి మద్యం దుకాణాలలో తెల్లవారుజాము నుండే జోరుగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి బెల్టు దుకాణాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధి కార ప్రతినిధి, హిందూపురం పార్లమెం ట్ పరిశీలకుడు ఆర్.రమేష్ కుమార్ రెడ్డి విజయవాడలో జగన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇరువురి మధ్య రాష్ట్ర రాజకీయాలపై, కడప జిల్లా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాల పట్ల, వైయస్సార్ సిపి పార్టీని పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకె ళ్లాలని ఇరువురు మధ్య చర్చ జరిగింది.

ప్రత్యేక పూజలో మేయర్ సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయక టెంపుల్ నందు వినాయక చవితి సందర్భంగా గురువారం మేయర్ సురేష్ బాబు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వాడవాడల గణనాధుని విగ్రహాలతో నగరం కలకలలాడుతుంద న్నారు. భక్తులు విరివిగా పాల్గొంటున్నారని ఎక్కడ చూసినాను భక్తి పర్యంతంతో యువత పెద్ద ఎత్తున పాల్గొంటుందని తెలిపారు. వీరితో పాటు కార్పొరేటర్లు కిరణ్, రామ్ లక్ష్మణ్ రెడ్డి, మల్లికార్జున, బసవరాజు, అజ్మతుల్లా, త్యాగరాజు, సుధాకర్ రెడ్డి, రెడ్డయ్య, ఆర్వో రాజశేఖర్, శ్రీరాములు, విశ్వనాథ్ రెడ్డి, వెంకటేష్, నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం చేసుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: నేడు వినాయక నిమజ్జనం సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఉదయభాస్కర్ రాజు పట్టణ సీఐ లింగప్ప నిమజ్జన కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి విగ్రహంతో పాటు వాలంటీర్లు, కమిటీ మెంబర్లు ఉండి, ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకుంటూ, రోడ్డుపై ట్రాఫిక్ కు ఎలాంటి అవాంతరము కలగజేయకుం డా, రోడ్డుపై వెళ్ళు వాహనాలకు అడ్డు రాకుండా నిమజ్జనం చేయుదురని, అంతే కాకుండ పెద్ద చెరువు నందు నీళ్లు లేనందున పట్టణంలోని అన్ని విగ్రహాలను పెన్నా నది, సిద్ధవటం నందు లేదా కొంగల వీడు బ్రిడ్జి నందు నిమజ్జనం చేయవలసిందిగా బద్వేల్ పోలీస్ తెలియజేస్తున్నారు. ఇందుకు మీడి యా మిత్రులు ప్రజలందరూ సహకరించి ఈ నిమజ్జనం కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా పోలీస్ విజ్ఞప్తి చేశారు.

వినాయక స్వామి విగ్రహం దగ్గర అన్నదానం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు వెలిసిన వారసిద్ధి వినాయక స్వామి విగ్రహం వద్ద గురువారం మధ్యాహ్నం బత్తల సాంబశివ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివాజీ నగర్ వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక స్వామి విగ్రహం దగ్గర మధ్యాహ్నం, సాయంకాలం సమయంలో అన్నదానం కార్యక్రమం ఐదు రోజులు పాటు అన్న ప్రసాదం వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు సంబం ధించిన వినాయకుని విగ్ర హాలు 114విగ్రహాలు ఏ ర్పాటు చేసినట్లు ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు వినాయకుని నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్త పాటించాలని ఆయన వినాయక కమిటీ సభ్యులకు తెలి యజేశారు విగ్రహాల వద్ద ఎలాంటి అవా ంఛనీయ సంఘటన జరగకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు గురువారం దిగు వరావపల్లె గ్రామం రాచపల్లిలో గ్రామస్తుల పిలుపుమేరకు వినాయక చవితి ఉత్సవాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ఎంపిపి శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొని అన్న దానం నిర్వహించారు అనంతరము విజయ వర్మ వెంకటరామరాజు గార్ల ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకోవడం ఈ కార్యక్ర మంలో శ్రీకాంత్ వర్మ,అశోక్ రాజు, రామ్మో హన్ రాజు, తారకేశ్వర్ రెడ్డి,శశి కుమార్ రాజు, రవి రాజు, మురళి,గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, భక్తాదులు పాల్గొన్నారు.

వ్యాపార సౌలభ్యానికి జిల్లా యంత్రాంగం చేయూతనందిస్తుంది

విశాలాంధ్ర-రాయచోటి: సులభతర వ్యాపారం పై భారత ప్రభుత్వం నిర్వహించే సర్వేలో సానుకూల స్పందన వల్ల రాష్ట్రానికి, అన్నమ య్య జిల్లాకు మరిన్ని పెట్టుబడులు సాధ్యమని, అన్నమయ్య జిల్లాలో వ్యాపార సౌలభ్యానికి జిల్లా యంత్రాంగం చేయూతనందిస్తుందని, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరే ట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మదనపల్లి సబ్ కలెక్ట ర్ కళ్యాణి అధ్యక్షతన బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ 2024 అవుట్ రీచ్ కార్యక్రమాన్ని జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తూ, దేశవ్యాప్తంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో అగ్రస్థానాన్ని సాధించిందని గుర్తు చేశారు. 2016 నుండి 2020 వరకు వరుసగా మొదటి స్థానంలో నిలిచిందని, 2022లో టాప్ అచీవర్ గా రాష్ట్రంగా గుర్తిం పు పొందిందని తెలిపారు. జిల్లా పరిశ్రమల అధికారి కె.కృష్ణ కిశోర్, కేపీఎంజీ ప్రతినిధి రవి తేజ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బిఆర్ఏపి 2024లో 435 సంస్కరణలు అమలులో ఉన్నాయని, వీటిలో సింగిల్ విండో వ్యవస్థ బలోపేతం, స్పాట్ అప్రూవల్స్, ఆటో రిన్యువల్స్, టెంపరరీ ఎలక్ట్రిసిటీ, సివరేజ్, ఎక్సైజ్ అనుమతులు వంటి అనేక ఆన్‌లైన్ సర్వీసులు ప్రవేశపెట్టబడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సంఘాలు, సింగిల్ డెస్క్ యూజర్స్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి విశేష పూజలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణంలోని తోట వీధికి చెందిన సర్వ జనిక్ గణేష్ ఉత్సవ కమి టీ ఆధ్వర్యంలో 20 అడుగుల భారీ వినాయ కుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని భారీ వినాయకుడి విగ్రహం వద్ద విశేష పూజ లు నిర్వహించారు. వినాయకుడిని ప్రతిష్టిం చిన "గణంలో చేసిన విశేష విద్యుత్తు దీపాల oకరణలు యువతను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలుచోట్ల ఆధ్యాత్మిక, సాంస్కృ తిక కార్యక్రమాలను ఆయా త్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారీ వినాయకుడి విగ్రహా లను ఏర్పాటు చేశారు. 11 రోజుల పాటు వి గ్రహాలను తిష్టించి విశేష పూజలు నిర్వహం చనున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు వం దవిగ్రహాలను ఏర్పాటు చేశారు. స్థానిక సీఐ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో చవితిఉత్సవాల దర్శ ంగా ఎటువంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

వైసీపీ నుంచి బీజేపీలోకి చేరికలు



విశాలాంధ్ర-వీరబల్లి: కేంద్రంలోని మోడీ సుపరిపాలనకు ఆకర్షితులై బీజేపీ యువ నాయకుడు శివ శంకర మరియు బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి బిజెపిలోకి చేరడం జరిగింది అన్నారు ఆధ్వర్యంలో గురువారం వీరబల్లి మండలం సానిపాయ పంచాయతీ చెందిన గ్రామస్తులు వైసీపీ పార్టీని వీడి బీజేపీ పార్టీలో పెద్ద చేరారు.ఎల్లారివాండ్లపల్లి చెందిన వార్డ్ మెంబర్ వెంకటయ్య, రమణ, బంగ్లా చెందిన రామకృష్ణయ్య, రాచపల్లి చెందిన అనిల్, జింకా హరిజనవాడ చెందిన నాగేంద్ర, రమణ, వెంకటయ్య తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది.సర్వ వ్యాపి సర్వ స్పర్శి అనే సిద్ధాంతంతో కులమతాలకు అతీతంగా దేశం అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం తోపాటు పేద బడుగు బలహీనవర్గాలకు మహిళలకు యువతకు రైతులకు స్వశక్తులు చేస్తూ మన ప్రధాని మోడీ సంకల్ప దిశగా పార్టీ లో చేరిన వారికి అందరినీ సాదరంగా ఆహ్వానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రామజగదీష్ స్వామి, కృష్ణ యాదవ్, రమణ, సుబ్బరాజు, రమణ గౌడ్, అనంతరాజు, వెంకటరమణ రాజు, మహేష్ రాజు, రమణయ్య. ఉన్నారు.

సీసీ కెమెరాల వితరణ

విశాలాంధ్ర-మదనపల్లె: బెంగళూరు రోడ్డు లోని విస్టా ప్రొసెస్ట్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదనపల్లె తాలుకా పోలీసుల కు రూ.2లక్షలు విలువైన ఆటోమేటెడ్ నేమ్ ప్లేట్ రికగ్నైజ్ సీసీ కెమెరాలను వితరణ చేశారు. గురువారం మదనపల్లె లయన్స్ క్లబ్ ఐ ఆసుపత్రి నందు అధ్యక్షుడు వరుణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఐ ఆసు పత్రి చైర్మన్ బోడిపాటి భాస్కర్ నాయుడు, విస్టా డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి, సిఐ కళా వెంకట రమణ, లయన్స్ క్లబ్ కోశాధికారి కెఎస్ఎస్ ప్రసాద్, పీఆర్టీ గౌతమ్ రెడ్డి, జడ్‌సి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, మా ర్పురి మహేష్, డాక్టర్ నివేదిత, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు ఏ.ఎన్.పీ.ఆర్.సి.సి కెమెరాలను సిఐకి అందజేశారు. కోరిన వెంటనే పోలీస్ శాఖకు కెమెరాలు అందజేసిన విస్టా ఫుడ్స్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

పేద వృద్ధులకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: కడప పార్ల మెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి 42 వ పుట్టినరోజువేడుకల పురస్కరించుకుని పేద వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకల కార్యక్రమాన్ని ఆయన అభిమాని పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. స్థానిక భాకరాపురంలోని వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు వైఎస్ మనో హర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీ నాయకు లు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ఎంపీ అవినాష్ రెడ్డికి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. మునిసిపల్ చైర్మెన్, పట్టణ అధ్యక్షులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుంచం టీవీని ప్రారంభించిన తులసి రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థా నిక సాయి రాజేశ్వరి కాలనీలో బుధవారం నాడు కుంచం టీవీని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసీ రెడ్డి ప్రారం భించారు. రాయలసీమ రాష్ట్ర సమితి అధ్య క్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి ఈ టీవీని ఏర్పాటుచేశారు. కుంచం టీవీకి కుంచం వెంకటసుబ్బారెడ్డి చైర్మెన్‌గా, మునగాల ప్రవ ంతి ఎండిగా, షేక్ మహమ్మద్ రఫీ ఎడిటర్. ఈ సందర్భంగా తులసీరెడ్డి మాట్లాడుతూ వాణిజ్య కేంద్రమైన రెండవ బాంబేగా పేరు గాంచిన ప్రొద్దుటూరు పట్టణంలో పరమ పవిత్రమైన, శుభప్రదమైన వినాయక చవితి సందర్భంగా కుంచం వెంకటసుబ్బారెడ్డి నూతనంగా కుంచం టీవీని ఏర్పాటుచేయ డం చాలా హర్షనీయం అన్నారు. రాయల సీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా కుంచం వెం కటసుబ్బారెడ్డి స్వయంకృషి, స్వీయ ప్రతిభతో అంచెలంచెలుగాపైకి ఎదిగారని, రాయల సీమ సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్నారని, ఆయన ఒక పోరాట యోధు డని అదే విధంగా ఆయన ఆధ్వర్యంలో కుంచం టివి కూడ దిన దిన ప్రవర్ధమానం చెందుతుందన్న ఆశా భావాన్ని తులసిరెడ్డి వ్యక్తం చేశారు. ప్రజలు ఈనాడు వేడివేడి కాఫీని ఆస్వాదిస్తూ వాడి వాడి వార్తలు విని తమ దినచర్యకు ఉపక్రమిస్తున్నారు కాబట్టి అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, రాయలసీమ, కడప జిల్లా తాజా వార్త విశేషాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు అందజేస్తూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల నజీర్, ప్రముఖ అడ్వకేట్ జీలాని బాష, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ సాధు గోపాల కృష్ణ, ప్రముఖ సాహితీ వేత్త జింక సుబ్రమ ణ్యం, డైరెక్టర్లు రామాంజనేయ రెడ్డి, సోమ సుందర్ రెడ్డి, లాజం, ఎస్ఎండి ఆలీ, నమిత్ ఖాన్, మిట్టా కృష్ణ, ఓబయ్య, చెన్నకేశవ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, ఐవర్ రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని పూజలు చేస్తున్న కౌన్సిలర్ వంశీధర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రామేశ్వరం బురుజు వద్ద వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాధునికి కౌన్సిలర్ముని వంశీధర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముని వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు కుల, మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ వినాయక చవితి పండుగ అన్నారు. ఈ పండుగ అందరూ కలిసి మెలిసి జీవించాలన్న సంకేతాన్ని కలుగజేస్తుందన్నారు. ప్రజలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గణనాధులను దర్శించుకున్న మల్లెల ఉమ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచా యతీలో 23విగ్రహాలను పంపిణీ చేసి గణ నాధులను మల్లెల ఉమ దర్శించుకున్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించు కొని కొత్తపల్లె పంచాయతీలోని అమృత నగర్‌లోని పలు వీధులలో ఏర్పాటుచేసిన గ ణనాధులను దర్శించుకొని పూజలు నిర్వహి ంచారు. మల్లెల ఉమ మాట్లాడుతూ వినా యక చవితి పండుగను కులమతాలకు అతీ తంగా అందరూ కలిసి, మెలిసి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం అ న్నారు. ఈ పండుగ అందరూ సమానమే అన్న ఆశయాన్ని కల్పిస్తుందన్నారు. వినాయ క చవితి పండుగను ప్రతి ఒక్కరూ పాలు పంచుకొని బాగా జరుపుకోవాలని సూచిం చారు. ఎంపీటీసీ సభ్యులు శ్రీను, పెట్లు సుబ్బయ్య, కానపల్లె సూరి, ఓబయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి పూజలో ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని కొలు వై ఉన్న శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి పూజలు నిర్వహిం చారు. అంతకుముందు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఈవో వెంకటరమణ , ప్రధాన అర్చ కులు కృష్ణరాజ్యశర్మల ఆధ్వర్యంలో స్వాగతం పలికి స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు కృష్ణరాజేష్ శర్మ అందజేశారు. ఈ సంద ర్భంగా ఆలయ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈవోని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బత్తల నాగశేకర్, కాంభోజి మల్లికార్జున, బసవరాజు ఉమామహేశ్వరి, దినేష్ మెడికల్ స్టోర్ యజమాని దినేష్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు అల్లం రంగనాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో గురువారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ లు చేశారు. స్థానిక క్రాస్ రోడ్‌లోని దుకా ణంతో పాటు పెద్ద చెప్పలి గ్రామంలోని దుకాణంలో స్టాక్ వివరాల రికార్డులను, విక్రయ నమోదు దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీ లించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిం చడం, అధిక ధరల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధి కారులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన లను అతిక్రమిస్తే అట్టి దుకాణాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తా మని హెచ్చరించారు. తనిఖీల్లో వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్, సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, సిఐ రోషన్, మండల వ్యవసాయ అధికారి సరస్వతితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'యోగివేమన'లో నృత్య, సంగీత కోర్సులలో ప్రవేశాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగి వేమన విశ్వ విద్యాలయంలోని లలిత కళల శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి, కర్నాటక సంగీ తం, కీబోర్డు, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశా లను ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభిం చినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డా.టి.లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ప్రవేశాల ప్రక్రియ సెప్టెంబర్ 12వ తేదీ వరకు కొనసాగుతుం దన్నారు. పదేళ్ళు వయసు నిండిన వారి నుంచి తర్వాత ఏ వయసు వారైనా ఈ కోర్సుల్లో చేరవచ్చని చెప్పారు. వివరాలకు ఈడీయు డాట్ ఇన్‌ను సంప్రదించాలని సూచించారు. అలానే 9032595101 నెం బరుకు ఫోన్ చెయ్యవచ్చన్నారు. సంగీత ము, శాస్త్రీయ, కూచిపూడి నృత్యం, కీ బోర్డ్ పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు ఉద్యోగులు, కళాకారులు ప్రవేశాలు పొందవచ్చని, తరగతులు సాయంత్రం సమయంలో ఉంటాయన్నారు.

వైభవంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-బద్వేలు: వినాయక చవితి పురస్కరించుకొని గోపవరం మండలం శ్రీనివాసపురం వరసిద్ధి వినాయక స్వామి పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకంతో పా టు పలు రకాల విశేష పూజలను వైభ వంగా నిర్వహించడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా తెల్లవారుజామునుండి గ్రామ పరిసర ప్రాంత నుండి భక్తాదులం దరూ విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివా రికి కాయ, కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామంలో బు ధవారం మధ్యాహ్నం భోజన సదుపాయాలు మాదాల వెంకటేష్ చౌదరి చంద్ర రాజగోపాల్ చౌదరి మద్దుకూరి నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వినాయక కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

స్కూటీలోంచి పడి యువతికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె: స్కూటీలోంచి పడి యువతి తీవ్రంగా గాయపడింది. ఈ సం ఘటన గురువారం చౌడేపల్లి మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు.. మండలంలోని కొండామర్రికి చెందిన అను ప్రియ(20) స్కూటీలో సొంత పనిపై చౌడే పల్లికి బయలుదేరింది. మార్గమధ్యంలోని చిన్నకుంట వద్ద కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించే క్రమంలో అదుపుతప్పి కిం దపడి తీవ్రంగా గాయ పడింది. బాధితురా లని కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటా హుటిన మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె: సొంత బంధువులు మోసం, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయిన మహిళ ఆత్మహత్య యత్నానికి పా ల్పడింది. ఈ సంఘటన గురువారం రామస ముద్రం మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు.. మదనపల్లె మండలం, కొ త్తవారిపల్లె గ్రామం, గాజులవారిపల్లెలో ఉం టున్న కృష్ణప్పకు, రామసముద్రం మండలం, బలిజపల్లెలో రెండు ఎకరాలకు పైగా వ్యవ సాయ భూమి ఉంది. ఆ భూమిని తన అన్న గజ్జల వెంకటరమణ, ఆయన కొడుకు గజ్జల సీతప్ప కబ్జాచేసి స్వాధీనంలో ఉంచుకొన్నా రని కృష్ణప్ప కుమార్తె మంజుల ఆరోపించిం ది. తన తండ్రి పేరుతో ఉన్న భూమిని తన కు భాగం ఇవ్వకుండా అన్న సీతప్ప వేదిస్తు న్నాడని, ఏడాదిన్నర కాలంగా పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు, తహశీల్దార్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. డబ్బు, అధికార బలానికి తల్లొగ్గిన రెవెన్యూ అధికారులు సీతప్పకే వత్తాసు పలుకుతున్నా రని ఆవేదన వ్యక్తం చేసింది. గురువారం భూ సర్వే చేస్తున్నామని పిలిచిన అధికారులు సీతప్ప అడ్డు వస్తున్నాడన్న సాకుతో సర్వే చేయకుండా వెనుదిరిగారని, ఇలా పలుమా ర్లు సర్వే చేస్తామని వచ్చి, సీతప్ప కే వత్తాసు పలుకుతూ సర్వే చేయకుండానే వెనక్కి వెళ్లిపోతూ మాకు తీరని అన్యాయం చేస్తున్నా రని చెప్పింది. తమకు ఇక న్యాయం జరగ దనే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డినట్లు తెలిపింది. బాధితురాలిని కుటుంబీ కులు వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించారు. అధికారులు స్పందిం చి ఇప్పటికైనా బాధితురాలు మంజు లకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-రామాపురం: చిత్తూరు కర్నూలు 40వ జాతీయ రహదారి మండల పరిధిలోని ప్రేమాలయం సమీపంలో మంగళవారం అర్ధ రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ముద్ద నూరు మహేష్(25) యువకుడు అక్కడిక క్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు పోలీసుల వివరాలు మేరకు మండలంలోని చిట్వూరు పంచాయతీ దళిత వాడకు చెందిన మహేష్ రాయచోటిలో నివాసం ఉంటున్నాడు వినాయక చవితి పండుగ గ్రామంలో వినాయక విగ్ర హం ఉంచడానికి కమిటీల సభ్యుడిగా సా యంత్రం ఊరికి వచ్చి వినాయక విగ్రహం నిలబెట్టడానికి ఏర్పాట్లు చూసుకొని తిరిగి టు వీలర్ లో రాయచోటికి వెళుతుండగా టోల్గేట్ దాటుకున్న తర్వాత ప్రేమాలయం వద్ద గుర్తు తెలియవాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు పోస్టుమార్టం నిమిత్తం మృదే హాన్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఒక కుమార్తె తల్లిదండ్రులు అక్క ఉన్నారు మహేష్. మరణ వార్త బుధ వారం ఉదయం గ్రామంలో దావాలంగా వ్యా పించడంతో రాత్రి వరకు వినాయక విగ్రహం ఉత్సవాలు ఏర్పాటు చూసుకున్న వ్యక్తి ఉద యం మరణ వార్తతెలియడంతో బంధువులు స్నేహితులు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

బైక్‌పై నుంచి పడి మహిళకు తీవ్రగాయాలు

- పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లె: బైకులో నుంచి పడి మహిళ పరిస్థితి విషమించిన సంఘటన గురువారం గుర్రంకొండ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మర్రిపాడు గ్రామం, ఉసిరికాయల పల్లికి చెందిన పద్మావతమ్మ (55) సొంతపనిపై మర్రిపాడుకు బంధువు బైక్ పై వెళు తుండగా, గ్రామ శివార్లలో ఆవో అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో పద్మావతమ్మ తలకు బలమైన గాయాలు తగిలాయి. గమనించిన స్థానికులు బాధితురాలిని 108లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె కోమాలోకి వెళ్లి నట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. గుర్రంకొండ పోలీసులు విచారిస్తున్నారు.

చెట్టు కింద పాఠాలు బోధిస్తున్న హెచ్ఎం

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలం బేతాయ పల్లె పంచాయతీ పిపి కుంట ఉన్నత పాఠశాలలో మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు ఐదు మంది ఉపాధ్యాయులు ఉన్నారు విద్యార్థులు మాత్రం 90 మంది ఉన్నారు. వీరికి రెండు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. అందువలన విద్యార్థులకు బోధించవలసిన స్థలము లేక ప్రధాన ఉపాధ్యాయులు అనే విద్యార్థులకు బోధన చేయవలసి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ వర్షం వచ్చిన రోజు 90 మంది విద్యార్థులు ఒకచోట కూర్చోబెట్టి పాటల బోధించడం ఇబ్బందికరంగా ఉందని హెచ్ఎం ఓబుళపతి ఆవేదన వ్యక్తం చేశారు చెట్టు కింద విద్యార్థులను కూర్చోబెట్టుకొని పాఠాలు బోధించడం ఇబ్బందిగా ఉందని మా పాఠశాలకు అదన గదులు మంజూరు చేయవలసి ఉందని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలకు విద్యాబోధన బోధించుటకు అదనపు గదులు అవసరమని కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం వల్ల విద్య బోధన కుంటుపడే ప్రమాదం ఉందని పలువురు ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించిన ఎంఈఓ

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేలు మండలం వీరపల్లి పంచాయతీలోని వెంకటాద్రి నగర్ రామాంజనేయ నగర్ గ్రామ పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీలోని బడి మానివేసిన నలుగురు విద్యార్థుల ఇళ్లను బద్వేలు మండల ఎంఈఓ మేడం ప్రమీల సందర్శించడం జరిగింది. చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించి, బడి మానివేసిన పిల్లలను బద్వేల్ హైస్కూలుకు తన వాహనంలో తీసుకువెళ్లి అక్కడ ఇన్చార్జి హెడ్మాస్టర్ రామయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల ఎంఈఓ ప్రమీల వీరపల్లి గ్రామ సర్పంచ్ వెంకటాద్రి నగర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలంలోని ఈరోజు మండలంలోని ఎరువుల దుకాణంలో ముద్దనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కే రామ్మోహన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా యూరియా అధిక రేటులకు విక్రయించిన లేదా యూరియా తోపాటు వేరే మందులు జతపరిచి అమ్మినా లేదా యూరియా నిల్వ ఉంచి రైతులకు లేదని చెప్పినా వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముద్దనూరు సహాయ వ్యవసాయం సంచాలకుల వారు డీలర్లకు వివరించారు.

అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: విద్యుత్ చార్జీలు తగ్గించాలని బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి పోరాట స్ఫూర్తితో నేడు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని పోరాడతామని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో కోర్టు పక్కన ఉన్న అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని పైగా ట్రూడౌన్ పేరుతో ధరలు తగ్గిస్తామని ప్రకటించి మరలా ట్రూఅప్ పేరుతో మరో రూ. 12,771 కోట్లు భారాన్ని మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని. తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని ఇప్పటికే 2019-20 నుండి 2023-24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ రిటైల్ వ్యాపార లోటు పేరుతో రూ.12,771 కోట్లు ట్రూ అప్ భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ నియంత్రణా మండలికి ప్రతిపాదనలు పంపి బహిరంగ ప్రకటన చేశాయి. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఇది జరగదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఛార్జీల పెంపుదలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, అంబేద్కర్ సేన నాయకులు పళ్లెం తాతయ్య, పౌర హక్కుల సంఘం నాయకులు రెడ్డన్న, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి సాంబశివ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి, దళిత కుల పోరాట సమితి కార్య దర్శి సుధీర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు, రైతు సంఘం ఏరియా నాయకులు హరినాధ నాయుడు. అంజద్ ఖాన్, పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: స్థానిక విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. వేద పండితులు వేణుగోపాల శర్మ ఎంఎస్ శేషాచలం కర్ణాటక వారి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలుతో పాటు అన్నదానం చేపట్టారు.

మిట్స్‌లో కమ్యూనికేషన్ సిస్టంపై అవగహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్)లో బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు కమ్యూనికేషన్ సిస్టం పై అవగాహన సదస్సును నిర్వహించినారు. పూర్వ విద్యార్థి, భారత ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ లోని సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, రీసెర్చ్ లో శాస్త్రవేత్త దందూరి కోటి రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ రంగంలో విద్యార్థుల పాత్ర ఆ రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. కమ్యూనికేషన్ వ్యవస్థ సమాచారాన్ని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పంపేందుకు ఉపయోగించే పరికరాలు నెట్వర్క్ల సముదాయం అని, టెలికమ్యూనికేషన్, ప్రసార వ్యవస్థలు, ఉపగ్రహాలు, రిలే స్టేషన్లు, డేటా టెర్మినల్ పరికరాలు వంటివి దీనిలో భాగం అని అన్నారు. సమాచారాన్ని అర్థవంతమైన రూపంలో పంపడం, స్వీకరించడం, విశ్లేషించడం, ఇతరులతో పంచుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ చంద్ర శేఖర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ అసమర్ధతతోనే ఆర్థిక సుడిగుండంలో భారత్

- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అసమర్థ పాలన వల్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రూ.5.25 లక్షల కోట్ల అదనపు సుంకాలను విధించార ని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప లోని తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు గత కొంతకాలంగా అదనపు సుంకం విధిస్తానని బెదిరిస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఫలితంగా అమెరికా దేశానికి భారతదేశం నుండి ఎగుమతి చేసే వస్తు వులపై ఏకంగా 50శాతం మేర అదనపు సుంకాలను వడ్డించారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా దేశంలోని భారీ పరిశ్రమలపై ఇది ప్రత్యక్ష దుష్ఫలితాలకు కారణమవుతుందన్నారు. ఓట్ల దొంగతనంతో గద్దెనెక్కిన మోడీ దేశాన్ని ఆర్థికంగా దివాలా తీయించారని ఆరోపించారు.

అమరుల త్యాగం మరువలేనిది: సిపిఐ

విశాలాంధ్ర-బి.కొత్తకోట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులోని బషీర్ బాగ్ సెంటర్లో 2000సంవత్సరంలో, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్తు చార్జీల వ్యతిరేక ఉద్యమంలో, ఆనాటి సీఎం చంద్రబాబు ప్రభుత్వం జరిపించిన పోలీసుల కాల్పుల్లో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులర్పించారు. వారి స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గం కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి రఘునాథ్‌లు పిలుపునిచ్చారు. సిపిఐ బికొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక జ్యోతి చౌక్ సందు గల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. బషీర్ బాగ్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల ఫోటోలను ప్రదర్శిస్తూ, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అష్రఫ్‌అలీ, తంబయ్య శెట్టి, షమీవుల్లా, నారాయణస్వామి, గంగులప్ప, దుమ్ము బాబు, మంజునాథ్, గంగాధర్, రెడ్డప్ప, రియాజ్, సోమశేఖర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: మండలంలోని మాధవరం, కాటిమాయికుంట రైతు సేవ కేంద్రాల పరిధిలోని మామిడి రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కోత అనంతరం చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఉద్యాన అధికారి సురేష్ బాబు రైతు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. రిసోర్స్‌పర్సన్‌గా హాజరైన కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మామిడి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఉద్యాన అధికారి సురేష్ బాబు ఉద్యాన వివిధ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది రమణారెడ్డి, శివరాణి, రామాంజులు పాల్గొన్నారు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్దవటం పెన్నానది హై లెవల్ వంతెన వద్ద గురువారం తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. సిద్దవటం, ఒంటిమిట్ట, అటూరు, చిన్నచౌక్, బద్వేల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను సిద్దవటం హై లెవెల్ వంతెన వద్ద నిమజ్జనం చేసే విధంగా ఏర్పాట్లు రూపొందించారు. ఈ విషయంగా ఎస్ఐ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా సిద్దవటం మండలంలో 110వినాయకుని విగ్రహాలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామన్నారు. శుక్ర, శని, ఆది, సోమ, మంగ్ళ, 5రోజులు నిమజ్జన కార్యక్రమానికి తగు ఏర్పాటు చేశామన్నారు. వినాయకుని నిమజ్జనానికి 2 క్రేన్లు, జేసిబి యంత్రాల సహాయంతో నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ నాగేశ్వరావు, డిఈ షేక్ షావలి, ట్రాన్స్కో ఏడిఏ, ఈవోపీఆర్డి మెహతాబ్ యాస్మిన్, విద్యుత్ అధికారులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని అనంతరాజుపేట పంచాయితీ పరిధిలోని వెంగమాంబాపోడులో గురువారం గ్రామ పెద్దలు, వినాయకునికి పచ్చని మండపం ఏర్పాటు చేసి అందులో వినాయక విగ్రహం ప్రతిష్ఠించారు. స్వామికి ప్రియ్యమైన గరిక, మామిడి ఆకులు, వెలక్కాయ,అరటి పిలకలు, జామ, చెరకు, తంగేడు పూలు తదితర పూజా సామాగ్రి ఉంచి గ్రామ పెద్దలు, మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో హస్తి చంద్రశేఖర్ రాజు, ముప్పాల నరసింహ రాజు, కళ్యాణ్, కొండూరు ఓబుల్ రాజు, ముద్దలూరు శివశంకర్ రాజు, పందేటి శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-సిద్దవటం: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సిద్దవటం మండలం మాధవరం-1లోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో గురువారం గణేష్ యోజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పీఆర్‌బి హ్యాండ్లూమ్స్ సౌజన్యంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ బహుమతులను కమిటీ సభ్యులు అందజేశారు.

కోతలు వాతలు ప్రజలపై ఆదాయం ఆదానీ అంబానీలకా ?

విశాలాంధ్ర-కడప : విద్యుత్తును ఆదాయంలో కాకుండా ప్రజల అవసరాలను తీర్చే వనరులుగా చూడాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. గురువారం జమ్మలమడుగు ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేసి అనంతరం కార్యాలయ ఏవో అక్బాల్ బాషాకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ సిపిఐ కార్యవర్గ సభ్యులు సంతోష్ నాగేంద్ర విజయ్ నాగ సురేష్ హరి నీరజ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముక్కా రూపానందరెడ్డి వ్యూహంతో వైసిపికి భారీ షాక్

- వైసిపి నుంచి టిడిపిలో చేరిన పాటూరి బృందం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి వ్యూహంతో వైసిపికి భారీ షాక్ తగిలింది. అగ్రహారం వద్ద ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. వైసిపిలో చిట్వేల్ మండలంలోని కెఎస్ అగ్రహారంకు చెందిన బలమైన నాయకుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులరెడ్డి బృందం సర్పంచులు, ఎంపిటిసిలు గురువారం వైసిపి నుంచి టిడిపి చేరారు. వైసిపి నుంచి టిడిపి చేరిన వారికి ముక్కారూపానందరెడ్డి తెలుగుదేశం కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో సంచలనాత్మకమైన స్పష్టమైన మార్పులు రావడంతో వైసిపి సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు మహిళలు వైసిపి కి రాజీనామా చేసి టిడిపిలో చేరుతున్నారన్నారు. వైసిపి వైఫల్య పాలనతో విసిగిపోయిన సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచాయన్నారు. టిడిపిలో చేరిన పాటూరి శ్రీనివాసులరెడ్డి బృందానికి అండగా ఉంటానన్నారు. వారి సమస్యలు తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అందరి సహకారంతో రాబోయే రోజుల్లో వైసిపిని క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, సింగమాల విశ్వనాథ రెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, కట్టా బాలాజీ, ఉమాదేవి, కోడూరు జనార్ధన్ నాయుడు, పంతగాని నరసింహప్రసాద్, సంగరాజు రవికుమార్ రాజు, పోతురాజు నవీన్‌కుమార్, నార్జాల హేమరాజ్, గునిపాటి చెన్నరాయుడు, కల్లా చలపతి, కృష్ణంరాజు, తళ్లెం రమణారెడ్డి, అకేపాటి సుకుమార్ రెడ్డి, మౌలా పఠాన్, గుత్తి నరసింహులు, కావటూరు రవీంద్ర నాయుడు, పోగూరు శివయ్య, చింతారెడ్డి గుండాల్ రెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, తిప్పన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-ములకలచెరువు :బషీర్బాగ్ పోరాటాలు దీటుగా స్మార్ట్ మీటర్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ స్టేట్ కాల్స్ పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండల సమితి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో సబ్ స్టేషన్ దగ్గర నిరసన తెలియజేశారు. మొలకల చెరువు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సంజనప్పప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. ఈనాడు స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మండల సహాయ కార్యదర్శి నిజాంద్దీన్ మాట్లాడుతూ సూపర్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని గొప్పలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధిలో శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ గణేష్ పార్టీ సభ్యులు ప్రజా సంఘాలు మహిళలు శంకరమ్మ పాపులమ్మ రాధిక సుబ్బన్న రెడ్డప్ప ముత్తన్న గంగులప్పా అశోక్ కుమార్ రమణప్ప ఎల్లప్ప మరి కొంతమంది పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో వార్డు సభ్యుల సంయుక్త కలయికలో స్థానిక సాయిబాబా గుడి నందు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుఅక్రమ నిర్భంధం నుండి ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యం లా ఆయురారోగ్యాలతో త్వరగా బెయిల్ మంజూరు అయి జైలు నుండి బయటకు రావాలని సాయిబాబా ను కోరుకున్నామని తెలిపారు. పీలేరు సర్పంచ్ షేక్ హబీబ్ బాషా,వార్డుమెంబర్లు ఉదయ్, మల్లికార్జునరెడ్డి, అభిద్,కాలేషా, సచిన్ ఏకాలేషా, సాంబశివారెడ్డి, శ్రీనాథ రెడ్డి, విక్టరీ వెంకటరమణా రెడ్డి,పిక్క రమణ, పరమేష్, అభిద్ తదితరులు సాయిబాబా స్వామి కి పూజలు చేసి ప్రార్థించ్చారు.

విద్యుత్ సంస్కరణలతో అదానికి దోచిపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర -రాజంపేట : విద్యుత్తు సంస్కరణల పేరుతో అదానికి ప్రజల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచిపెడుతోందని సీపీఐ, సీపీఎం నేతలు విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరం ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ పిలుపు ఇవ్వడంతో లక్ష మందికి పైగా విద్యుత్ పోరాటంలో పాల్గొని రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి లు పోలీసుల తూటాలకు అసువులు బాసిన అమరవీరులకు గురువారం రాజంపేట బైపాస్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ సిపిఎం పార్టీలు వారికి నివాళులర్పిస్తూ అదే ఉద్యమ స్ఫూర్తితో మరలా ప్రజలపై భారాలు విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, సిపిఎం జిల్లా నాయకులు రవికుమార్‌లు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వామపక్షాలు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో శాంతియుతంగా ర్యాలీ జరుగుతుండగా నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విచక్షణారహితంగా గుర్రాలతో తొక్కించి లాఠీలతో కొట్టించి కాల్పులు జరిపి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిలను బలి చేశారని. అనేకమంది వామపక్ష నాయకులు కార్యకర్తలు పోలీసు లాఠీలకు, గుర్రాల దాడులకు, తుపాకి దెబ్బలకు గాయాల పాలయ్యారన్నారు. నాటి పోరాట ఫలితంగా చంద్రబాబు ప్రభుత్వం

కోల్పోయిందని ఆనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా సంస్కరణలు యధావిధిగా అమలు చేసిందన్నారు. మనిషికి నిత్యం అవసరమైన విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టపరిచి, తక్కువ ధరలో ఉత్పత్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ బారాల ప్రభావం ప్రజలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తుందన్నారు. ప్రజలెవరు పెంచిన విద్యుత్ ఛార్జీలు కట్టరాదని, స్మార్ట్ మీటర్లు పగలగొట్టమనీ పిలుపునిచ్చిన చంద్రబాబు, లోకేష్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వేల కోట్ల రూపాయలు అదనపు చార్జీల పేరుతో గత ప్రభుత్వంలో చేపట్టిన సంస్కరణలు యధావిధిగా అమలు చేస్తూ ప్రజలను పట్టిపీడిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ సిపిఐ సిపిఎం నాయకులు నాగేశ్వరావు, బాలాజీ రమణ సుబ్రహ్మణ్యం,రమణ. రాముడు పెంచలయ్య రాఘవ, రామకృష్ణ లింగన్న రామాంజనేయులు దినేష్ రమేష్ పాల్గొన్నారు.

స్త్రీ శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- పీలేరు: స్త్రీ శక్తి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పీలేరు మార్కెట్ యార్డు చేర్మెన్ పురం రామూర్తి అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు శనివారం ఉదయం 10 గంటలకు పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించే స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ నిర్వహించనున్నామని అన్నారు.పీలేరు నియోజకవర్గం లోని రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జీలు,గ్రామ,పట్టణ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు,ఎంపీటీసీ లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, నల్లారి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మరో పోరాటం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బషీర్ బాగ్ అమరుల సాక్షిగా రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకై మరో పోరాటాన్ని చేపడుతాం అని సిపిఐ పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు, మాజీ కార్యదర్శి ధని రెడ్డి శివారెడ్డిలు స్థానిక శివాలయం సెంటర్లో బషీర్ బాగ్ అమరులకు నివాళులు ఇచ్చి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ అన్ని వామపక్ష పార్టీలను ప్రజాతంత్ర శక్తులను ఏకం చేసి విద్యుత్ ప్రవేటీకరణ ఆపాలని మహోద్యమం నడిపామన్నారు. ఈ దశలో నాటి బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో పోరాటానికి సిద్ధమవుతామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సమితి సభ్యులు చంద్రశేఖర్, ప్రమీల, హరి దేవరశెట్టి నరసింహ, మీరావలి, చైతన్య, మధు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంట్ టిడిపిఅధ్యక్షునిగా మల్లారపురవిప్రకాష్ ని నియమించాలి

విశాలాంధ్ర- పీలేరు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి ఇప్పటివరకు పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో పనిచేస్తూ, 2004 నుండి 2024 వరకు జరిగిన ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన వ్యక్తి మల్లారపు రవి ప్రకాష్.అసలు టీడీపీకీ బ్రాండ్ రవి ప్రకాష్.కార్యకర్తలకు కష్టం వస్తే, క్షణం ఆలోచన లేకుండా నేనున్నాను అంటు ముందుకు వెళ్ళితన సమస్యగా భావించిఅప్పటికప్పుడే పరిష్కరించి కార్యకర్తకు అండగా నిలిచే ఏకైక వ్యక్తి మల్లారపు రవిప్రకాష్.నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిముఖ్యమంత్రి అయిన తరువాత,పీలేరులో పార్టీకి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడి అధికార కాంగ్రెస్ లో చేరిన సందర్భంలో,పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించి,గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ,కార్యకర్తలకు భరోసా కలిగించారు. 2014 లో జరిగిన సింగిల్ విండో, స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వంత ఖర్చులతో పోరాడి, 2 మండల పరిషత్ అధ్యక్షులు, 1 జిల్లా పరిషత్ సభ్యుడు, అనేకమంది సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు గెలిపించడం ద్వారా పార్టీ బలం చాటారు.అదే సమయంలో 2014 సాధారణ ఎన్నికలకు పీలేరు నియోజకవర్గ టికెట్ మైనారిటీ నాయకుడు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ కి కేటాయించబడినా,ఎటువంటి మనస్పర్థలు లేకుండా,ఆయన విజయం కోసం కష్టపడి పనిచేశారు. కావున నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత,గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు యువనేత,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,మల్లారపు రవి ప్రకాష్ కి రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని పీలేరు నియోజకవర్గ టీడీపీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు టీడీపీ అధిష్టానానికి కోరుకొంటున్నారు.

ప్రజలపై రూ. 12,771 కోట్ల విద్యుత్ భారం ఆపాలి

సీపీఐ -ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు : ప్రజలపై రూ. 12,771 కోట్ల విద్యుత్ భారం ఆపాలని విద్యుత్ చార్జీలు పెంచబోమని మోసం చేసిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నాటి బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమం పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగిరి.సాంబశివ , పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు నాటి 2000 ఆగస్టు 28న విద్యుత్ చార్జీలు తగ్గించాలని బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి పోరాట స్ఫూర్తితో నేడు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని పోరాడతామని గురువారం సీపీఐ -ఏఐటీయూసీ నాయకులు కలకడ బస్టాండ్ వద్ద ప్రతిజ్ఞ చేశారు రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగం అత్యంత ఖరీదైన వస్తువుగా మారనుందని వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఈ విధానాలను ప్రతిఘటించాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఏ రకంగా విద్యుత్ ఉద్యమం ద్వారా ప్రజలు తీవ్ర ప్రతిఘటనను ప్రదర్శించారో అలాంటి మరో ప్రజా ప్రతిఘటన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రదర్శించాల్సిన పరిస్థితి ప్రజలకు ఏర్పడింది. ప్రతి వీధిలో, ప్రతి పేటలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రతిఘటనోద్యమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జలాలుద్దీన్, మున్నా బాబు,హబీబ్, సాదిక్ ఆలీ,బాబు ఖాన్,సుహేల్, ఖాదర్ వలీ,జిందేశ, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లను రక్షిద్దాం చదువుకు ప్రోత్సహిస్తాం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని ఐసిడిసి ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రత్యూష ఆధ్వర్యంలో బాలికలకు బాల్య వివాహాలపైన అవగాహన కల్పించారు. 1098 టోల్ ఫ్రీ నెంబర్‌పై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం బాలికలకు బాల్య వివాహాలను చేయడం జరుగుతుందన్నారు. మహిళలు పట్ల అత్యాచారాలు దాడుల వేధింపులు, గృహ హత్యలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, బాలికల ప్రధానోపాధ్యాయులు, లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తాం: సిపిఐ

బషీరాబాగ్ విద్యుత్ పోరాట వీరులకు నివాళులర్పించిన నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లె: బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు కోళ్ళబైలు కాలనీ నందు సిపిఐ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజవర్గ కార్యదర్శి మురళిలు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకరగా ప్రదర్శన చేస్తుండగా, బషీరాబాగ్ షాహిద్ చౌక్ నందు పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25 వ వర్ధంది సందర్భంగా సిపిఐ నియోజవర్గ సమితి ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని అన్నారు. గత రెండు దఫాలుగా అధికారంలో ఉన్న టిడిపి, వైసిపి ప్రభుత్వాలు, ఆదాని కంపెనీలకు అమ్ముడుపోయి, ఆదానికి అనుకూలమైన వి ద్యుత్ సంస్కరణలు ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, నిస్సిగ్గుగా ప్రభుత్వాలు చెబుతు న్నారని,ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజానీకం పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గాలి చంద్ర ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : 2025 ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల్లో సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కడప జిల్లా సమితి హర్షం వ్యక్తం చేసింది. అదే మహాసభలో జిల్లా నుండి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఎల్. నాగసుబ్బారెడ్డి, వి. వీరశేఖర్, ఎన్. వెంకటశివ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు.

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు : భక్త కోటిని దీవించేందుకు బొజ్జ గణపయ్య తరలివచ్చాడు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో కొలువుదీరి అభయమిస్తున్నాడు. గాలివీడు పట్టంలోని బస్టాండ్, హైస్కూల్, గేటు నాలుగురోడ్ల కూడలి ప్రాంతాలతో పాటు నూలివీడు, అరవీడు,వెలిగళ్ళు,గోరాన్ చెరువు, గొట్టివీడు, బోరెడ్డిగారిపల్లె గ్రామాల్లో భారీ వినాయకులను ఏర్పాటు చేశారు.వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి మండపాల్లో కొలువైవున్న గణనాధులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. విభిన్న ఆకృతులతో రూపొందించిన వైవిధ్యభరితమైన విగ్రహమూర్తులు నిత్యపూజలు అందుకుంటు న్నాయి. మండలంలో వినాయక చవతి సంబరాలు బుధవారం మొదలయ్యాయి. జైజై గణేశా..జయములివ్వు గణేశా అంటూ వాడవాడలా వినాయకుడి పాటలు, శ్లోకాలు మారుమోగుతున్నాయి. మండపాల వద్ద భక్తుల సందడి హోరెత్తుతోంది.

డిబిఎన్ పల్లెలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట : పట్టణ పరిధిలోని డి.బి.ఎన్ పల్లెలో గురువారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ గణపతి ప్రతిమను ప్రతిష్టించి అర్చకులు శశి కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుమ్మలూరు నారాయణ, ఎం.బాల నరసయ్య, టి.హరికృష్ణ,కే.సుబ్బరాయుడు, ఎస్.నరసిం హులు, ఉభయదారులు నరసింహులు,విజయచంద్ర, వెంకట చలపతి, హరికృష్ణ, పెంచలయ్య, చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బోయన పల్లెలో ఉన్నటువంటి డిఆర్డిఏ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జాబ్ కార్డులు ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పనులు కల్పించాలన్నారు. వారు చేసిన పనులకు సకాలంలో బిల్లులు అందించాలన్నారు. ప్రధానంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు అవసరమైన చోట పనులను కల్పించాలన్నారు. అంతకుముందు నూతనంగా అసెంబ్లీ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ రాజుకు అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి ప్రతాప్,పి.ఆర్.డి.ఈ శ్రీనివాసులు, ఏపీవో సాలయ్య పాల్గొన్నారు.

పెనికలపాడు గ్రామం, ఏర్పుచర్ల

గ్రామాల చెరువులకు నీటిని నింపాలి: ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముద్దనూరు మండల సమితి ఆధ్వర్యంలో పెనికలపాడు గ్రామంలో గ్రామ రైతులతో సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, కిసాన్ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గాలేరు నగరి ప్రధాన కాలువ నుండి పెనికలపాడు ఏర్పుచర్ల చెరువులకు నీటిని నింపాలని కోరారు ఖరీఫ్ ముగిస్తున్నప్పటికీ సకాలంలో వర్షాలు పడక రైతులు పైర్లు పెట్ట లేని పరిస్థితి ఉందన్నారు. బోర్ల కింద సాగు చేసిన, అరకొర పంటలు కూడా బోర్లలో నీటిమట్టం అడుగుకి వెళ్ళిపోయి పైరుకు నీరు అందించలేని పరిస్థితి ఉందన్నారు గాలేరు నగరి ప్రధాన కాలువ నుండి పెనికలపాడు ఏర్పుజర్ల చెరువులకు నీటిని విడుదల చేయడం ద్వారా పంట పొలాలకు నీళ్లు ఇవ్వడమే కాకుండా తాగునీటి ఎద్దడిని కూడా నివారించవచ్చున్నారు ఈ చెరువుల్లో నీరు నింపితే రాజుల గురువాయ పల్లె, నొసమ్వారిపల్లి చిలమకూరు తదితర గ్రామాలకు నీటి కొరత ఉండదన్నారు. ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టి ఈ రెండు గ్రామాల చెరువులకు నీరు కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సి రఘునాథరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా మాజీ నాయకులు ఓబయ్య, ఏసన్న, గ్రామ రైతులు, రామ శివారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం

విశాలాంధ్ర - నందలూరు : పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి వినాయకుడినే పూజిద్దాం అని చాటుతూ బుధవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదురుగా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా ప్రచార కార్యదర్శి గుండు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి గణపతులను ఉచితంగా పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్పృహ కలిగించాలన్నదే తన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, శైల కుమార్, ముమ్మడిశెట్టి సుధాకర్, శర్మ, గిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపి క్లినిక్‌లు తనిఖీ

విశాలాంధ్ర -యర్రగుంట్ల : పట్టణంలోని పలు ఆర్ఎంపి క్లినిక్‌లను స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనల మేరకు వైద్య సేవలు అందించాలని లేనిపక్షంలో వైద్యశాలలను సీజ్ చేయడం జరుగు తుందని హెచ్చరించారు. డీఎంహెచ్ఓ డా. నాగరాజు ఆదేశాల మేరకు ఆర్ఎంపి వైద్యశాలలను తనిఖీ చేసినట్లు ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్‌సి సూపర్వైజర్ ఓబులేసు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత

విశాలాంధ్ర-వాల్మీకిపురం : ఈరోజు అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకిపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నాగప్రసాద్ గారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడకము ఉధృతి ఎక్కువ అయిపోయి నేలలో పంటలకు మేలు చేసే జీవరాసులు అంతమై పోతున్నాయన్నారు. కలికిరి శాస్త్రవేత్త సోమశేఖర్ బాబు మాట్లాడుతూ కూరగాయల పంటలకు వరి పంటలకు మరియు వేరుశనగ పంటలకు జీవన ఎరువులు ప్రాముఖ్యత గురించి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళి ఆత్మ బీటీఎం అమృత్ కుమార్ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది శివ పాల్గొన్నారు

డిసిఈబి హాల్ నిర్మాణానికి చొరవ తీసుకోండి

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి రాంగోపాల్ రెడ్డి ఎస్‌టియు విజ్ఞప్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలోని పదివేల మంది ఉపాధ్యాయులకు సంబంధించిన జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ కార్యాలయ నిర్మాణానికి సహకరించాలని కడప జిల్లా ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష సంగమేశ్వర్ రెడ్డి లు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎం ఎల్ సి. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. 1997 నుంచి అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ తులసి రెడ్డి నిర్మింపచేసిన డిసిఈబి హాల్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన పరీక్షల నిర్వహణ ప్రశ్నాపత్రాల రూప కల్పన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ విద్యారంగా సమస్యల పైన సమావేశాల నిర్వహణకు చక్కగా ఉపయుక్తంగా ఉన్నదని, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహణ కూడా గతంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ హాల్ అందుబాటులో ఉండేదని, తెలిపారు. కామన్ ఎగ్జామినేషన్ బోర్డు హాల్ నిర్మాణానికి సహకరించాలని తదనుగుణంగా చొరవ తీసుకోవాలని ఎస్ టి యు ప్రతినిధులు కోరగా. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఈ అంశంపై తనకు అవగాహన ఉందని జిల్లా కలెక్టర్‌తో వెంటనే విషయం పైన మాట్లాడతానని అనుమతులకు సంబంధించి జడ్పీ సిఈఓతో కూడా మాట్లాడుతానని నిధుల కొరత ఏమైనా ఉత్పన్నమయ్యే పరిస్థితి ఉంటే ప్రభుత్వం నుంచి తగినంత గ్రాంట్ మంజూరు చేయిస్తామని పూర్తి సౌకర్యాలతో జిల్లా కామన్ ఎగ్జామ్ బోర్డ్ హాల్ నిర్మింప చేస్తామని ఎస్టియు ప్రతినిధులకు ఆయన హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శివారెడ్డి, మైనారిటీ కన్వీనర్ సనావుల్లా, ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

బిటెక్ రవి దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి, పులివెందుల జెడ్పీటీసీ లతారెడ్డిలతో పాటు వేంపల్లె మండల టిడిపి ఇన్‌చార్జి రఘునాథరెడ్డిలకు ఘన సన్మానం లభించింది. మాజీ రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీ షబ్బీర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పులివెందుల నియోజకవర్గం మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా అలాగే కరిముల్లా,ధర్బార్ వల్లి, గౌస్, కరిముల్లా మహమ్మద్ గౌస్, అమీర్ ద్ధిన్,బాబా, ఫకృద్దీన్, టిడిపి మబుషరీఫ్, షరీఫ్, గంగాధర్ రెడ్డి,శివ, వీరందరూ కలిసి వారిని శాలువతో సత్కరించారు. కమిటీ సభ్యులు కొన్ని మసీదులకు మౌజన్ ఇమాములకు జీతాలు ఇంకా మంజూరు కాలేదని కొత్త వాటికి మంజూరు చేయవలసిందిగా కోరారు. అలాగే ఈమధ్య ప్రారంభించిన నూతన ఆయేషా మసీదులో ఖాళీ స్థలంలో రెండు గదులను నిర్మించి ఇస్తే ఇక్కడ ఉన్నటువంటి చిన్న పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడానికి వీలవుతుందని కాబట్టి రెండు రూములను మంజూరు చేయించవలసిందిగా ఈ ముస్లింలు కోరారు.

ఎస్పియం ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ప్రారంభించిన భూపేష్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : జమ్మల మడుగు పురపాలక పరిధి తాడిపత్రి రహదారిలోని 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ రంగనాయకులు ఎలక్ట్రికల్స్ అండ్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలోని ఎస్పిఎం ట్రాన్స్ ఫార్మర్స్‌ను గురువారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సి.భూపేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భూపేష్ ప్రసంగించారు. అనంతరం భూపేష్‌ను దృశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో పాటు సిబ్బంది, ఎన్డీఏ కూటమి శ్రేణులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వినాయకునికి విశేష పూజలు

విశాలాంధ్ర- వాల్మీకిపురం: పట్టణంలోని తోటవీధికి చెందిన సర్వ జనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 20 అడుగుల భారీ వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని భారీ వినాయకుడి విగ్రహం వద్ద విశేష పూజలు నిర్వహించారు. వినాయకుడిని ప్రతిష్టించిన "గణంలో చేసిన విశేష విద్యుత్తు దీపాలంకరణలు యువతను ఆకట్టుకున్నాయి. పండుగ సందర్భంగా పలుచోట్ల ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఆయా త్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారీ వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. 11 రోజుల పాటు విగ్రహాలను తిష్టించి విశేష పూజలు నిర్వహంచనున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు వందవిగ్రహాలను ఏర్పాటు చేశారు. స్థానిక సీఐ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో చవితిఉత్సవాల దర్భంగా ఎటువంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించాయి. పల్లెటూళ్ల నుంచి పట్నం వరకు అనేక ప్రాంతాలలో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి వినాయకుడి ప్రతిమను నెలకొల్పారు. మూడు రోజులు లేదా ఐదు రోజుల అనంతరం నిమజ్జన వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయా గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

రూ.4లక్షల ఆర్థికసాయం మంజూరు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లికి చెందిన బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి సుమారు రూ.4లక్షల ఎల్ఓసి మంజూరు చేశారు. వివరాల్లోకి వెళితే.. వేంపల్లికి చెందిన పటాన్ భార్యకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో భార్యకు భర్త వైద్యచికిత్సలు చేయిందచారు కానీ జబ్బు మాత్రం నయంకాలేదు. ఆర్థికస్తోమత లేని పరిస్థితుల్లో ఆయన టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవిని ఆశ్రయించారు. ఆమె ఆరోగ్యం పట్ల స్పందించి బిటెక్ రవి తక్షణ సాయంగా రూ.4లక్షల ఎల్ఓసి మంజూరు చేసినట్లు పటాన్ ఈ సందర్భంగా తెలిపారు. బిటక్ రవికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

రంగసాథస్వామి సేవలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని రంగనాథ స్వామి వారి నూలు పూజా పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. అంతకుమునుపు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఈవో వెంకటరమణ , ప్రధాన అర్చకులు కృష్ణరాజ్యశర్మల ఆధ్వర్యంలో స్వాగతం పలికి స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు కృష్ణరాజేష్ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈవోని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బత్తల నాగశేకర్, కాంభోజి మల్లికార్జున, బసవరాజు ఉమామహేశ్వరి, దినేష్ మెడికల్ స్టోర్ యజమాని దినేష్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు అల్లం రంగనాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండ్ల వ్యాపారులకు స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందదుల పట్టణంలో తోపుడు బండ్ల వ్యాపారులకు స్వీట్లు (లడ్లు) పంపిణీ చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి 42వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైసిపి నూర్‌భాషా సంఘం అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, వైఎస్ఆర్సిపి నాయకులు వీరారెడ్డి దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు

చిత్రలేఖననైపుణ్యంతో బ్రౌన్‌కు ప్రాణంపోసిన 'మైనంపాటి'

వైవీయూ ప్రిన్సిపల్ టి.శ్రీనివాస్

విశాలాంధ్ర-కడప వైవీయూ : తెలుగు సూర్యుడు సి.పి.బ్రౌన్‌కు తన చిత్రలేఖన నైపుణ్యంతో రూపమిచ్చి ప్రాణంపోసిన మేటి చిత్రకారుడు మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం అని యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గురువారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో సి.పి.బ్రౌన్ ఊహాచిత్రకారుడు మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం 103వ జయంతిని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆచార్య టి.శ్రీనివాస్, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి మైనంపాటి వెంకట సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఆచార్య టి.శ్రీనివాస్ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయం వ్యవస్థాపకులు డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి 1990లో కడప ఆకాశవాణి కేంద్రంలో కలిసి మిత్రులైన మైనంపాటితో బ్రౌన్ స్మారక భవనాన్ని నిర్మించుకుంటున్నాం గానీ ఆ మహానుభావుని చిత్రానికి నోచుకోలేకపోయామన్నారు. మైనంపాటి కుంచెపట్టి, భారతి పత్రికలో లభించిన బ్రౌన్ తండ్రి డేవిడ్ బ్రౌన్ ఛాయాచిత్రం ఆధారంగా సంవత్సరం పాటు శ్రమించి బ్రౌన్ ఊహాచిత్రాన్ని ఆయన సాహిత్యకృషిని కొనియాడారు. అనంతరం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి సహాయ పరిశోధకులు డా. చింతకుంట శివారెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు జి.హరిభూషణరావు, ఎన్.రమేష్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది, పాఠకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, రాయల్ కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు ఆకుల రవి కుమార్(ముద్దనూరు) ఆధ్వర్యంలో ,వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక మారుతి హాల్ రోడ్డు లోని, శ్రీ షిరిడి సాయి ఫర్నిచర్స్ నందు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ,ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ,వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబకపల్లి నారాయణస్వామి, కౌన్సిలర్ కోడి రమణ ,కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి , వైసిపి నాయకులు రాజేష్, ఈశ్వరయ్య ,ప్రతాపరెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తం, ఫ్లెక్సీ రత్నం ,ఐటిఐ ఆంజనేయులు, ఆలమూరు పెద్ద వీరయ్య, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు

గణేష్ ఉత్సవ నిర్వహణపై ఉపాధ్యాయుల హితబోధ

విశాలాంధ్ర-సింహాద్రిపురం: సింహాద్రిపురంలో గణేష్ ఉత్సవ నిర్వహణపై స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశా ఉపాధ్యాయులు హితబోధ చేశారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గురువారం వారు విద్యార్థులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవలలో విగ్రహం ఏర్పాటు అలాగే నిమజ్జన వేడుకల గురించి సందేశం వివరించారు. ఆ సందేశం వివరాలిలావున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వివిగ్రహాలు పర్యావరణానికి హానికరం. వీటిని నీటిలో నిమజ్జనం చేసినప్పుడు, అవి కరుగవు, ఫలితంగా చెరువులు, కాలువలు, కుంటలు కలుషితమవుతాయి. ఇది చేపలు మరియు ఇతర జలజ జీవులకు ప్రమాదం కలిగిస్తుంది. గ్రీన్ హౌస్ గ్యాసెస్ పెరగడం,గ్లోబల్ వార్మింగ్,యాసిడ్ రైన్స్ అకాలవర్షాలు సంభవించే ప్రమాదం ఉంది. మట్టి విగ్రహాలు లేదా ఎకో-ఫ్రెండ్లీ విగ్రహాలు అయితే సులభంగా కరుగుతాయి. ఇవి నీటిని కాలుష్యం చేయవు. పర్యావరణానికి అనుకూలం. మన సంప్రదాయాలను కూడా కాపాడతాయి. ఈ విషయాన్ని విన్న కమిటీ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. "మేము వచ్చే సంవత్సరం తప్పక మట్టి విగ్రహాలు మాత్రమే ఏర్పాటు చేస్తాం. కానీ దానికి కావాల్సిన ఏర్పాట్లు, సలహాలు, సూచనలు మీరు మాకు చెబితే, మేము అమలు చేస్తాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సామాజికవేత్త బాలకృష్ణ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు సూర్యచంద్ర రెడ్డి, ఆంగ్ల భాష ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, హిందీ భాష ఉపాధ్యాయులు జయప్రకాష్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తమ పాత్ర ఎంత ముఖ్యమో చూపించారు. గ్రామస్తులకు కూడా ఒక స్పష్టమైన అవగాహన కలిగించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-సింహాద్రిపురం: మండలంలోని అగ్రహారం గ్రామంలో మహిళలకు ముగ్గులపోటీలతో పాటు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని యువతను చైతన్యవంతం చేసేందుకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ పోటీలు యువతలో స్ఫూర్తి నింపింది. ఈ పోటీలను స్థానికంగానే కాకుండా ఇరుగుపొరుగు గ్రామాల నుంచి కూడా ప్రజలు విచ్చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు అరవింద్ నాథ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, చక్రిధర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, దిలీప్ రెడ్డి, అజయ్ రెడ్డి, చింటూ, మహేష్, సాయినాథ రెడ్డి, రాజీవ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్, బయన్న,ప్రజలు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపాలు

: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు, ప్రతిబింబాలు అని రాజ్యసభ మాజీ సభ్యులు నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వేంపల్లి లో పాతపేటలో, కాలేజీ రోడ్డులో ,వడ్డెర వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలు,అనురాగాలు,అభిమానాలు పంచడంలో, పెంచడంలో పండుగలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మానవునికి పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రశాంతిని ప్రసాదిస్తాయని ఆయన అన్నారు. పూజా కార్యక్రమంలో వైకాపా నాయకులు రవికుమార్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, సుధాకర్ ,శేషాద్రి,కాంగ్రెస్ నాయకులు ధృవ కుమార్ రెడ్డి,రామకృష్ణ,అమర్ నాథ్ రెడ్డి,వెంకటేశు, ఉత్తన్న, వేమయ్య, నాగరాజు,రమణ,రవి తదితరులు పాల్గొన్నారు

స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు పోరాటం

విశాలాంధ్ర-కడప రూరల్ : స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద గురువారం జరిగిన ప్రతిజ్ఞ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య, రమణయ్య మాట్లాడుతూ ప్రజలకు పెనుబారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటాల బిగింపు రద్దు చేసే వరకు బషీర్ బాబు కాల్పులలో అమరవీరుల స్ఫూర్తితో మరో బషీర్ బాగ్ లాంటి పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శివా సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ఎల్ నాగ సుబ్బారెడ్డి కే.సి.బాదుల్లా దస్తగిరి రెడ్డి, జి మద్దిలేటి, శంకర్ నాయక్, శ్రీనివాసులు రెడ్డి, అన్వేష్, కే మునయ్య, జకరయ్య, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- విజిలెన్స్ అధికారి బాబు

విశాలాంధ్ర-గాలివీడు: దుకాణదారులు కావాలని ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారి బాబు, మండల వ్యవసాయ అధికారిణి గౌతమి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక రేట్లకు అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవన్నారు. వ్యాపారులు రైతుల అవసరాలను గుర్తుంచి ఎలాంటి కొరతను లేకుండా ఎరువులను అందజేయాలన్నారు. కాదని ఇష్టారీతిన అమ్మకాలు చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి కొనుగోలకు తప్పకుండా రసీదును అడిగి తీసుకోవాలని రైతులను కోరారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు అమ్మినవారిపై చర్యల తీసుకోవడంతో పాటు దుకాణం సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనుమతి ఉన్న గోడౌన్‌లలో ఉన్న స్టాకును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, స్టాకు బోర్డ్‌లో రైతులకు తెలిసేలా అమర్చాలని తెలిపారు.

వధూవరులకు మాజీ మంత్రి ఆశీర్వాదం

విశాలాంధ్ర-మదనపల్లె: వధూవరులు గౌతమ్ రెడ్డి, లీలావాసంతిలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్‌లు ఆశీర్వదించారు. పట్టణంలోని సిద్ధమ్మ లేఅవుట్‌లో ఇటీవల వివాహమైన సీనియర్ నాయకులు సిపి సుబ్బారెడ్డి, సోదరుడు సిపి వేణుగోపాల్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి, లీలవాసంతి లను వారి ఆశీర్వదించారు. వివాహం రోజున హాజరు కాలేక పోవడంతో స్వయంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి స్వగృహానికి విచ్చేసి వారి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దాయనతో పాటు మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి వున్నారు. చైర్మన్ మనుజా రెడ్డి, జింకా చలపతి, గౌరీశంకర్ రెడ్డి, ఎన్.మస్తాన్ ఖాన్, ఉదయ్ కుమార్, ఆర్ఐ రమణా రెడ్డి, హరినాథ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, యూనస్, ప్రసాద్ బాబు, ఎస్ఎ కరిముల్లా, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ కొరకు కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు



విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: వైసిపి పార్టీలో పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని షేక్ ఉమైర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్తా నని తెలిపారు. పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వై.యస్.ఆర్ జిల్లా, కడప అసెంబ్లీ నియో జకవర్గానికి చెందిన షేక్ ఉమైర్‌ని పార్టీ "రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యద ర్శి"గా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయ ం నుండి ఆదేశాలు అన్యాయని తెలిపారు.

జువారిలో అరకొర వేతనాలు.!

- గ్రేడ్లుకు నోచుకోని కార్మికులు
- కొంతమందికే పెరిగిన వేతనం..
- కార్మికుల పక్షాన ఎమ్మెల్యే ఆది, ఇంచార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక జువారి సిమెంట్ కర్మాగారంలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ తమ వేతనాల పెంపుదల అంశంలో పెరుగుదల కనిపించడం లేదని కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలో సుమారు 600మంది వరకు కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. గతంలో కొంతమందికి రోజువారి వేతనంలో పెంపు జరిగింది. ఇటీవల 300మంది కార్మికులకు గ్రేడ్లు అవకాశం కల్పించడంతో పాటు వారి రోజువారి వేతనాల మొత్తాన్ని పెంచుతామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు సదరు కార్మికులు గుర్తు చేస్తున్నారు. అయితే మొదటి విడతగా 120 మందికి గ్రేడ్లు కల్పించి దినసరివేతనం పెంచుతున్నామని చెప్పి అందులో కేవలం 20 నుంచి 30 మందికి మాత్రమే న్యాయం చేసినట్లు సదరు కార్మికులు చెబుతున్నారు. ఈ 120 మందిలో అధిక శాతం కార్మికులకు గ్రేడ్లుతో సంబంధం లేకుండా కేవలం దినసరి వేతనం రూ.50పెంచినట్లు సమాచారం. నిబంధనల మేరకార్మికులకు గ్రేడ్లు కల్పించే అంశంలో అన్ స్కిల్డ్ కార్మికు లను సెమీ స్కిల్డ్ కార్మికులుగా, సెమీ స్కిల్డ్ కార్మికులకు స్కిల్డ్ అవకాశం కల్పిస్తారు. అలాగే స్కిల్డ్ కార్మికులకు హై స్కిల్డ్ అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ అంశంలో 300మందికి అవకాశం కల్పిస్తామని చెప్పిన యాజమాన్యం తుదకు 20 నుండి 30మందికి మాత్రమే న్యాయం చేసి మిగిలిన వారికి అన్యాయం చేయడం ఏమిటని కార్మికులు గుర్తు చేస్తున్నారు.

కార్మికులకు మద్దతుగా ఎమ్మెల్యే ,భూపేష్..

ఇది ఇలా ఉండగా జువారి సిమెంట్ పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై దృష్టి సారించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యులు సి.భూపేష్ రెడ్డి తొలుత యాజమాన్యంతో చర్చించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఎన్డీఏ కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈయన ఇక్కడి పరిశ్రమలోని యాజమాన్యపు ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. కాంట్రాక్టు కార్మికులందరికీ కనీస వేతనాలు దక్కేలా చూడాలన్నదే ఎమ్మెల్యే ఆది, ఇంచార్జ్ భూపేష్ అభిమతమని కార్మికులు అంటున్నారు. ఆ మేరకు గురువారం స్థానిక కూటమి కార్యాలయంలో మధుసూదన్ రెడ్డి పరిశ్రమలోని కార్మిక సమస్యలపై కార్మిక సంఘం నాయకులు ఎస్.జంగం రెడ్డితో చర్చించారు.

అలరించిన ఉట్టి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆర్ఎస్ రోడ్ లోని ఎన్టీఆర్ నగర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక స్వామి విగ్రహం వద్ద గురువారం సాయంత్రం నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ప్రజలను అలరింపజేసింది. ఈ పోటీలో రేగిమడుగు సోమశేఖర్ విజేతగా నిలిచి 20 గ్రాముల వెండి బహుమతిని కైవసం చేసుకున్నాడు. మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లి గ్రౌండ్, గాంధీ నగర్, రైల్వే గేట్ వద్ద, నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వినాయక చవితి పర్వదినం సందర్భంగా రెండవ రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ విగ్రహాల వద్దకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

విశాలాంధ్ర-మదనపల్లె: సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పేర్కొన్నారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు అబూ బకర్ సిద్దిక్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం మదనపల్లెలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రక్తదానశిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి 47సార్లు రక్తదానం చేసిన అబూబకర్ సిద్దిక్‌ను అభినందించారు. సమాజ సేవలో ప్రతీఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం హెల్పింగ్ మైండ్స్ ఆద్వర్యంలో దేవాలయాలు, మస్జీద్, చర్చ్, ప్రార్థన మందిరాలు, జిఆర్టీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో పలు రకాల మొక్కలు నాటారు. చైతన్య ఆశ్రమం, ధాత్రి ఆనంద నిలయంలో, కూరపర్తి ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిఆర్టీ హైస్కూల్ జగన్మోహన్, యోగా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సతీష్, చైతన్య ఆశ్రమం జనరల్ సెక్రటరీ కవిత రాణి, ధాత్రి ఆనంద నిలయం నిర్వాహకురాలు చక్రపాణి స్వాతి, కూరపర్తి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభరెడ్డి, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అబ్దుల్లా, ఫయాజ్, కమ్మల ఆనంద్, గంగాధర్, సమీర్, చరణ్ అమీన్, నవీన్, దేవరాజ్ ఇమ్రాన్, సాంబ, ఆనంద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల్ రెడ్డి మృతి వైసీపీకి తీరని లోటు

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: ప్రజాసేవకుడు ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెలోని వారి నివాసంలో ఆవుల వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపారు. వారి కుమారులు మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఆవుల హర్షవర్షన్ రెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఆవుల వేణుగోపాల్ రెడ్డి దేవపట్ల గ్రామానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రజానేతగా, ప్రజలందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, విశేష ప్రజాభిమానం పొందిన ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి బాధాకరమన్నారు. ఆవుల కుటుంబానికి తోడుగా ఉంటామన్నారు.

పోలు నారాయణమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గుట్ట బాబు

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె కస్బాకు చెందిన పోలు సిద్దయ్య నాయుడు, పోలు సురేంద్ర నాయుడు తల్లి నారాయణమ్మ దశదిన కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్టబాబు) పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నారాయణమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గోళ్ళ కృష్ణమ నాయుడు, మోటకట్ల వెంకటరమణ నాయుడు, టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ సభ్యులు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, కనిశెట్టి రవికుమార్ నాయుడు, మద్దెల చెరువు పాలెం అమరేంద్ర నాయుడు, మద్దే వేణుగోపాల్ నాయుడు, గొందిపల్లి శివకుమార్ నాయుడు, మట్లి చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిలో చందన షాపింగ్ మాల్ గొప్ప ప్రారంభం

- ఆదరించిన మదనపల్లి మహిళలు
- మూడు రోజులైనా అదే జోరు

విశాలాంధ్ర-మదనపల్లి: వస్త్ర వ్యాపారంలో ఏపీలో అగ్రగామిగా గుర్తింపు పొందిన చందన మాల్ సోమవారం మదన పల్లి పట్టణంలో అంగరంగ వైభవంగా ప్రారంభించింది. ముఖ్య అతిథులుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మున్సిపల్ చైర్మన్ మనుజారెడ్డి, సినీ నటి ఐశ్వర్య రాజేశ్, బాలనటుడు రేవంత్ (బుల్లిరాజు), మాజీ ఎమ్మెల్యేలు డి.రమేష్, డి.అస్సారెడ్డి, టౌను బ్యాంకు మేనేజర్ ఎన్‌వి ద్యాసాగర్, వైసీపీ ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్ బాషా, బీజేపీ నాయకులు కిరణ్కుమార్, సాయిలోకేష్, కౌన్సిలర్ బి.రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహన్బాషా మాట్లాడుతూ మదనపల్లిలో చందన షాపింగ్ మాల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ షాపింగ్ మాల్ ద్వారా మదనపల్లెలో నిరుద్యోగులు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నందుకు చందనా సీఎంఆర్ అధినేత లను అభినందించారు. వేలాది రకాల వెరైటీ వస్త్రాలను సరసమైన ధరలకు చందనా షాపింగ్ మాల్ అంది స్తోందని ప్రజలు అందరూ కొనుగోలు చేయాలని ఆయన కోరారు. మదనపల్లిలో చందన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవా నికి విచ్చేసిన సినీ నటులు ఐశ్వర్యరాజేష్, బాలనటుడు రేవంత్ (బుల్లిరాజు) సినీ డ్యాన్సులతో ఖాతాదారులను అలరింపచే శారు. అనంతరం వారు మాట్లాడుతూ చందనా షాపింగ్ మాల్లో అత్యంత తక్కువ ధరలకు వస్త్రాలు విక్రయించడంతో పాటు చందన షాపింగ్ మాల్స్ ప్రారంభిస్తున్న సినీ నటి ఐశ్వర్య రాజేశ్, బాలనటుడు రేవంత్ సోమా సిల్వర్ ఆభరణాలను విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె ప్రజలందరూ చందనం షాపింగ్ మాల్ లో వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు.

సేనతో సేనాని పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజంపేట: నియోజకవర్గ కేంద్రంలోని నందలూరు మండలంలో గురువారం శ్రీ శ్రీ శ్రీ సౌమ్యనాథ్ స్వామి ఆలయంలో గురువారం జనసేన పార్టీ నాయకుల సేనతో సేనాని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో మూడు రోజులపాటు నిర్వహించే 'సేనతో సేనాని' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వారు మాట్లాడుతూ "సేనతో సేనాని" కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని, ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను చేరవేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కేదర్నాద్, గురివిగారి వాసు,హొటల్ శివ,అరుణ్ పాండే, మస్తాన్ రాయల్, రాము మండెం, ప్రకాష్, ప్రతాప్, హరీష్, అజయ్, చిన్ను, సుబ్బు, జితేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ గణనాథుని దర్శించుకున్న చమర్తి

విశాలాంధ్ర-సిద్దవటం: శాంతినగర్‌కు చెందిన వినాయక మండపం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం శ్రీ గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలన్నీ తొలగి సుఖ సం తోషాలతో గడపాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపం కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.